# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి - 06 | సంచిక 157 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 04, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





క్రైస్తవులు ఐకమత్యాన్ని చాటుకోవాలి

# క్రైస్తవ సమాజాన్ని కాపాడుకుందాం !

క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

సుప్రీం దుర్మాసన తీర్పు శిరోదార్యం

సుప్రీంకోర్టులో భారత రాజ్యాంగం గర్వించి విజయం సాధించింది

మతోన్మాదుల కుట్రలను మట్టిగరిపించిన సుప్రీం కోర్ట్

ప్రభుత్వాలు పద్ధతి తప్పితే న్యాయస్థానాలు రక్షణ కల్పిస్తాయి

అన్ని మతాల సామరస్య స్వేచ్ఛకు భంగం కలగకూడదు

రాజ్యాంగం హక్కులకు విరుద్ధంగా క్రైస్తవులు ఎప్పుడూ నడుచుకోరు

హైదరాబాద్ జంట నగరాల క్రైస్తవ ప్రముఖుల సమావేశం సక్సెస్

క్రైస్తవ ప్రముఖులు కదలి వచ్చి ఐక్యతను చాటారు : డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

మంచోళ్ళకు సుఖం లేదు మానవత్వానికి మనుగడ లేదని నేటి రోజుల్లో క్రైస్తవ సమాజంపై జరుగుతున్న దాడుల దృష్ట్యా చరిత్ర పుటలన్నీ తిరిగేసిన మంచోడు సుఖంగా ఉన్నట్లు ఎక్కడా లేదని డాక్టర్ బరిగెల శివ వివరించారు. శనివారం సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో జరిగిన క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలి, క్రైస్తవ సంఘాలన్నీ ఏకం కావాలి, జంట నగరాల క్రైస్తవులారా ఏకంకండి , క్రైస్తవ సమాజం ఐకమత్యం చాటుదాం అనే ప్రధాన అంశాల మూలంగా నిర్వహించబడిన క్రైస్తవ సంఘ కాపరుల, క్రైస్తవ మేధావుల సమావేశంలో తెలుగు రాష్ట్రాలలోగల క్రైస్తవ సమాజానికి ధైర్యాన్ని అందించడం కోసం కదిలి వచ్చిన క్రైస్తవ మేధావులకు అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో అన్ని ప్రధాన ప్రాంతాలలోని క్రైస్తవ సంఘ కాపరులు క్రైస్తవ మేధావులు సమావేశానికి హాజరై ఐక్యతను చాటారన్నారు. సభా ప్రాంగణంలో జరిగిన సమావేశంలో

- మిగతా 2లో..

## కేంద్రం కులగణన నిర్ణయం

### రాష్ట్ర ప్రభుత్వం విజయం: భట్టి

**ఖమ్మం,మే3(జై భీమ్ న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు-కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు- తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ చేరుకున్న మిస్ కెనడా సుందరి

**హైదరాబాద్,మే3(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణుల రాక ప్రారంభమయింది. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వ తేదీ నుండి హైదరాబాద్ కు చేరుకుంటారు. మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కాథరిన్ మోరిసన్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు శనివారం సాయంత్రం చేరుకున్నారు. శంషాబాద్ కు చేరుకున్న మిస్ కెనడా కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు.



## మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం

మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ

అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియాసమావేశం

2





## గోవా లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట

### ఆరుగురు వ్యక్తుల దుర్మరణం

**పనాజీ,మే3(జై భీమ్ న్యూస్):**

గోవాలోని లైరా దేవి ఆలయ జాతరలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శిర్గావ్‌లోని ఆ ఆలయంలో ఈ ఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున... సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు తోసుకున్నారు. అర్ధరాత్రి అగ్నిదివ్య అనే కార్యక్రమం జరిగిన తర్వాత తొక్కిసలాట చోటుచేసుకున్నది. జాతరలో భాగంగా ఆలయ సమీపంలోని అగ్నిగుండం చుట్టూ భక్తులు తిరుగుతూ తమ కోర్కెల్ని చెప్పుకుంటారు. అగ్ని దివ్య చుట్టు తిరగడం ఇక్కడ సంప్రదాయం. ఇక కొందరు ఆ నిప్పుల కుప్ప మీద నడుస్తారు కూడా. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో.. భక్తలు అక్కడే ఉన్నారా లేదో స్పష్టంగా తెలియదు. కానీ జనం కిక్కిరిసిపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు- ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# క్రైస్తవ సమాజాన్ని కాపాడుకుందాం

మొదటి పేజీ తరువాయి


మేధావులు అంతా మాట్లాడుతూ క్రైస్తవుల ఐక్యతను చాటడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. క్రైస్తవులలో హెచ్చుతగ్గులు లేకుండా తారతమ్య భేదం లేకుండా పెద్ద చిన్న అనే భేదభిప్రాయాలను పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టబడే విధంగా క్రైస్తవుల రక్షణ కోసం ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొట్టబడే విధంగా సుప్రీంకోర్టులో వివిధ రాష్ట్రాలు చట్ట విరుద్ధమైన మతమార్పిడి నిర్మూలనపై రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయాలని వేయబడిన కేసులో అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) న్యాయమూర్తి కేసుల ఆధారాలను పరిశీలించి చివరి వాదనలు పూర్తయ్యాక రాజ్యాంగానికి విరుద్ధంగా వేయబడ్డా ఏ కేసు నిలువలేదని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే విధంగా గణనీయమైన తీర్పును వెల్లడించినట్లు సభలోని మేధావులంతా గర్వపడ్డారన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి ,యువకుడు వాళ్ల వాళ్లకు ఇష్టమైన మతాన్ని స్వీకరించుకునే హక్కులు ఉన్నాయని దానికి విరుద్ధంగా ఎలాంటి సాక్షాదారాలు లేని కేసులను న్యాయస్థానాల్లో వేస్తూ అత్యున్నత న్యాయస్థానం సమయాలను వృధా చేయొద్దని అలాంటి తప్పుడు పనులకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందంటూ సుప్రీం ధర్మాసనం హెచ్చరించడం ప్రపంచ క్రైస్తవులు ఎంతో గర్విస్తున్నారన్నారు. ముఖ్యంగా క్రైస్తవులపై, దళిత క్రైస్తవులపై బహుజనులపై జరుగుతున్న మతోన్మాద దాడులు దేశవ్యాప్తంగా చర్చనీయంశంగా మారిన సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు ఒక్కసారిగా వెలుగులోనికి రావడం యావత్ భారతదేశం నివ్వరపోయిందన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రయత్నించినా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఆధారాలు ప్రధానంగా మారాయన్నారు. తెలుగు రాష్ట్రాలను ఒక్కసారిగా కలిసివేసిన డాక్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసుపై న్యాయపోరాటం కొనసాగిస్తున్న క్రైస్తవులకు సుప్రీంకోర్టు తీర్పు ధైర్యాన్నిచ్చిందన్నారు. క్రూరంగా హత్య చేయబడిన ప్రవీణ్ పగడాల హత్యను ప్రభుత్వాలు మరిచిన క్రైస్తవ సమాజం ఎన్నటికీ మరువదని న్యాయం జరిగే వరకూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని సభా వేదిక ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యక్ష హెచ్చరికలు జారీ చేశారు. అధికారం చేతిలో ఉంటే ఏ విధంగానైనా సాగించుకోవచ్చునని విషపూరిత ప్రయత్నాలు కొనసాగించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన పరిస్థితి ప్రవీణ్ పగడాల మరణం దినదినానికి దిగజారుస్తూ హీనమైన స్థితికి, చరిత్ర హీనతకు దగ్గరగా చేర్చాయన్నారు. క్రైస్తవ సమాజంపై పెరుగుతున్న దాడులు ఇకనైనా అరికట్టపడాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విన్నవిస్తూ దాడులను నియంత్రించడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రైస్తవుల విచ్ఛిన్నమే క్రైస్తవులకు రక్షణ లేకుండా పోతుందని క్రైస్తవుల తారతమ్య భేదమే క్రైస్తవుల రక్షణకు దుర్వినియోగకరంగా మార్చబడుతుందని దానినంతటిని క్రైస్తవ సమాజం తీవ్రంగా పరిగణలోనికి తీసుకొని సవరణ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రైస్తవులంతా రక్షణ వలయంలో నిలవాలంటే రాజీలేని సాహసాలకు సిద్ధపడాలన్నారు.మాకెందుకులే అని ప్రతి క్రైస్తవ సంఘం నిర్లక్ష్యం వహిస్తే నేరుగా దాడులు జరిగే వరకు ఎవరం పసిగట్టలేమన్నారు.మన వరకు వచ్చేదాకా పోనీలే అనుకుంటే మన పై దాడులు జరిగినాడు ఏ ఒక్కరూ ముందుకు వచ్చి సహకరించలేరన్నారు.ఏ చరిత్ర చూసిన ఐకమత్యంతో ఉద్యమించిన విజయాలే 90శాతం కలవన్నారు. క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవ్వరు ప్రయత్నించిన సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించిన తీర్పుతో కఠినమైన చర్యలకు ముందుకు సాగాలని అలాంటి సందర్భంలో ప్రతి క్రైస్తవుడు ధైర్య సాహసాలను ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు.క్రైస్తవ సమాజాన్ని ఒక్కసారిగా మేల్కొపిన సుప్రీంకోర్టు తీర్పుకు శిరస్సు వహించి వందనాలు తెలియజేశారు. ఒక నీతిమంతుని హత్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేస్తుంటే అదే నీతిమంతుని హత్య సుప్రీంకోర్టు న్యాయస్థానాన్ని ఆలోచింపజేసిందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల 16 /4/ 2025న సుప్రీంకోర్టుకు హాజరవలసి ఉండగా అంతకుముందే తనను తీవ్రంగా దాడులు చేసి హత్య చేసిన సంఘటనను క్రైస్తవ సమాజం మరిచిపోనప్పటికీ సుప్రీంకోర్టులో తన సమర్పించిన పత్రాల ఆధారంగా నేటి తీర్పు తన నిజాయితీ జీవితానికి అంకితంగా క్రైస్తవ సమాజం భావిస్తుందన్నారు. అదే స్ఫూర్తితో తనను హతమార్చిన హంతకులను శిక్షించే వరకు క్రైస్తవ సమాజం మేలుకొలుపుతో ముందుకు సాగాలని కోరారు.ప్రతి క్రైస్తవుడు ఐకమత్యాన్ని ప్రదర్శించడం వల్ల తోటి క్రైస్తవులకు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగగలమన్నారు. ప్రభుత్వాలకు క్రైస్తవ సమాజంపై గౌరవం పెరుగుతుందన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న ప్రతి దాడిని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి కఠినమైన శిక్షలు పడే విధంగా పోరాటాలు చేయాలన్నారు. ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థం మాజీ ఎంపీ హర్ష కుమార్, విజయవాడలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు లక్షల సంఖ్యలో క్రైస్తవులు హాజరై క్రైస్తవుల ఐక్యతను క్రైస్తవుల నిజాయితీని క్రైస్తవుల పోరాటపటిమను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.

## రామదాస్ శివానందన్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి



దళిత రీసెర్చ్ స్కాలర్ రామదాస్ ప్రిని శివానందన్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని, ఆయనను తక్షణమే స్కాలర్‌గా పరిగణించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐఎస్-ఎస్)ని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. రామదాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. కేరళలోని వయనాడ్‌కు చెందిన రామదాస్ టిఐఎస్ఎస్ ముంబయిలో డెవలప్‌మెంట్ స్టడీస్‌లో పరిశోధన స్కాలర్‌గా ఉన్నారు. రామదాస్‌ను 2024 ఏప్రిల్‌లో విద్యార్థి సమస్యలపై గొంతెత్తినందుకు టిఐఎస్ఎస్ యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఎంపవర్డ్ కమిటీ కనుగొన్న విషయాలను ఉటంకిస్తూ, టిఐఎస్ఎస్ ముంబయి, తుల్జాపూర్, గౌహతి, హైదరాబాద్‌లోని దాని నాలుగు క్యాంపస్‌ల నుండి కూడా రామదాస్‌ను నిషేధించింది. ఈ చర్య ఏకపక్షమని, తన వివరణను పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని రామదాస్ వాదించారు. ప్రజా పోరాటం చూస్తూనే, న్యాయ పోరాటం చేశారు. తీర్పుపై స్పందిస్తూ.. 'హైకోర్టును సంప్రదించినప్పటి నుండి 366వ రోజులు చట్టపరమైన చర్యల కోసం పోరాటం చేశాను. నేను అధికారికంగా మళ్లీ విద్యార్థిని. 380 రోజులపాటు నాకు విద్యను నిరాకరించింది' అని పేర్కొన్నారు. 'ఏ విద్యార్థికీ విద్య నిరాకరించడమనేది కేవలం ఒక వ్యక్తిని మాత్రమే ప్రభావితం చేయదు' అని రామదాస్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాథమిక హక్కులు, ఉన్నత విద్యలో క్యాంపస్ ప్రజాస్వామ్య స్థితి గురించి తన పోరాటమని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థి ఉద్యమాలకు తన చట్టపరమైన విజయాన్ని అంకితం చేస్తున్నానని చెప్పారు. ఢిల్లీ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, జామియా మిలియా ఇస్లామియా, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం సంస్థాగత అణచివేతను ప్రతిఘటించిన విద్యార్థులకు రామదాస్ సంఘీభావం తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం (పిఎస్ఎఫ్) విద్యార్థి సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. 'అందరికీ విద్య, ఉపాధి కోసం అధ్యయనం, పోరాటం తప్పకుండా కొనసాగుతుంది' అని ఆయన పేర్కొన్నారు. టిఐఎస్ఎస్ ముంబయిలో పిఎస్ఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి అయిన రామదాస్ ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా, ఎస్ఎఫ్ఐ మహారాష్ట్ర యూనిట్‌కు సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఎస్ఎఫ్ఐ స్వాగతించింది. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల గొంతు అణచివేసేందుకు, విద్యార్థి హక్కులను కాలరాసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సానూ, మయూక్ బిశ్వాస్ అన్నారు. ఈ కుట్రలను ఛేదించేందుకు పోరాటమే మార్గమని పేర్కొన్నారు.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం





**దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం**
**దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం**
**మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ**
**అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియాసమావేశం**

**న్యూఢిల్లీ,మే3(జై భీమ్ న్యూస్):**

మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

## అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

**రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు**
**ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు**
**మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి**

**విజయవాడ,మే3(జై భీమ్ న్యూస్):**

ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటి-కై-నా గుర్తించాలని సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్దత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

## జైలులో వల్లభనేనికి అస్వస్థత

**విజయవాడ,మే3(జై భీమ్ న్యూస్) :**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేత వల్లభనేని వంశీ మోహన్ అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే విజయవాడ సబ్ జైలు నుంచి విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు జైలు అధికారులు.. బ్యాక్ పెయిన్, వాళ్లు వాయటంతో ఇబ్బంది పడుతోన్న వంశీని.. ఆస్పత్రికి తీసుకెళ్లారు జైలు అధికారులు.. బెజవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వల్లభనేని వంశీకి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు వైద్యులు.. కాగా, సత్యవర్ధన్‌ను భయపెట్టడం, కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీ మోహన్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు.. విజయవాడ తరలించారు.. ఆ తర్వాత.. వంశీపై మరికొన్ని ఫిర్యాదులు రావడం.. కేసులు నమోదైన విషయం విదితమే.. ఇక, తాజాగా, గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దాడి ఘటనలో ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను బెదిరించారని, కులం పేరుతో ధూషించారనే కేసును కొట్టివేసేందుకు నిరాకరించింది హైకోర్టు..

# హైదరాబాద్‌లో బాలుడిపై యువతి లైంగికదాడి

**నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**
**16 ఏళ్ల మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి పలుమార్లు లైంగికదాడి**
**రోజురోజుకూ ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేక పేరెంట్స్‌కు చెప్పిన బాలుడు**
**బాధితుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో వెలుగులోకి షాకింగ్ ఘటన**

**హైద్రాబాద్ జై బీమ్ న్యూస్**

హైదరాబాద్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 16 ఏళ్ల మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి పలుమార్లు లైంగికదాడికి పాల్పడింది. నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ లో నివాసం ఉండే 28 ఏళ్ల ఓ యువతి... తన ఇంటి పక్కన ఉండే 16 ఏళ్ల బాలుడితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తన ఇంటికి పిలిచిన ఆమె బాలుడిని మాయమాటలు చెప్పి లోబరుచుకుంది. అలా పలుమార్లు తన ఇంట్లోనే మైనర్‌పై ఆమె లైంగికదాడికి పాల్పడింది. ఈ విషయం బయటకు చెబితే తనపై అత్యాచారం చేశావని చెబుతానంటూ బాలుడిని బెదిరించింది. దాంతో భయపడిపోయిన బాలుడు ఈ విషయం ఎవరికీ చెప్పలేదు. తాజాగా మరోసారి అతనిపై లైంగిక దాడికి పాల్పడిందామె. అలాగే అసభ్యకరమైన పనులు చేయాలంటూ బాలుడిని బలవంతం చేసింది. రోజురోజుకూ ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేకపోయిన మైనర్... తనపై గతకొంతకాలంగా యువతి చేస్తున్న దారుణాన్ని పేరెంట్స్‌కు చెప్పాడు. దాంతో బాలుడి తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధిత బాలుడి పేరెంట్స్ ఫిర్యాదు మేరకు పోలీసులు యువతిపై పోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సంపాదకీయం

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత ఏదీ?



అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హెూటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

## ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి



వాషింగ్టన్ : పెహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి అని అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రక్రియకు భారత్‌కు పాకిస్తాన్ పూర్తిగా సహకరించాలని ఆయన సూచించారు. తాజాగా ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. జెడివాన్స్ భారత్ పర్యటనలో ఉన్న సమయంలోనే పెహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగి 26 మంది మృతి చెందారు. ఈ విషయంపైనే ఫాక్స్ ఇంటర్వ్యూలో మీడియా ప్రతినిధి 'భారత్, పాక్‌ల గురించి మీరు ఆందోళన చెందుతున్నారా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నపై ఆయన స్పందించారు. 'ముఖ్యంగా రెండు అణ్వాయుధ శక్తుల మధ్య ఇలాంటి సంఘటన జరగడం ఆందోళన కలిగించే విషయం. మేము మా స్నేహితులు భారత్, పాకిస్తాన్‌లతో సన్నిహిత సంబంధాలనే కలిగి ఉన్నాము. ఈ ఉగ్రదాడి ప్రాంతీయ సంఘర్షణకు దారితీయని విధంగా భారత్ ప్రతిస్పందిస్తుందని మేము ఆశిస్తున్నాము. పాకిస్తాన్ వారు ఈ ఉగ్రదాడికి బాధ్యత వహిచేంత వరకు భారత్ భూభాగంలో జరుగుతున్న ఉగ్రదాల వేటాడే ప్రక్రియకు భారత్‌కు సహకరించాలి' అని ఆయన అన్నారు.

# మానవ హక్కులకు ట్రంప్ విఘాతం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన సుంకాల ఆంక్షలు ఒక వంక అంతర్జాతీయంగా అస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దారితీస్తుండగా, మరోవంక ఆయన సాగిస్తున్న హక్కుల వ్యతిరేక ప్రచారం మానవ హక్కులు తుడిచిపెట్టుకుపోయేందుకు దారితీస్తున్నట్లు, బిలియన్ల మంది ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ 'ట్రంప్ ప్రభావం' 2024 అంతటా ఇతర ప్రపంచ నాయకులు చేసిన నష్టాన్ని మరింత పెంచిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక 'ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్ హ్యూమన్ రైట్స్'ను విడుదల చేస్తూ హెచ్చరించింది. అందరికీ సార్వత్రిక మానవ హక్కులను నిర్మించడానికి దశాబ్దాలుగా చేస్తున్న కృషిని హరించే విధంగా నిరంకుశ పద్ధతులు, కార్పొరేట్ దురాశల కలయికతో కూడిన క్రూరమైన కొత్త యుగంలోకి మానవాళి మునిగిపోవడాన్ని వేగవంతం చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 150 దేశాలలో పరిస్థితిని అంచనా వేసింది. 'తన రెండవ పదవీకాలంలో వందరోజులు గడిచిన తర్వాత, అధ్యక్షుడు ట్రంప్ సార్వత్రిక మానవ హక్కుల పట్ల పూర్తి ధిక్కారాన్ని మాత్రమే ప్రదర్శించారు. మన ప్రపంచాన్ని సురక్షితమైన, న్యాయమైన ప్రపంచంగా మార్చడానికి రూపొందించిన కీలకమైన అమెరికా, అంతర్జాతీయ సంస్థలు, చొరవలను ఆయన ప్రభుత్వం వేగంగా, ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంది. బహుపాక్షికత, జాతి, లింగ న్యాయం, ప్రపంచ ఆరోగ్యం, ప్రాణాలను కాపాడే వాతావరణ చర్య అనే భావనలపై ఆయన చేసిన పూర్తి దాడి ఆ సూత్రాలు, సంస్థలు ఇప్పటికే ఎదుర్కొన్న గణనీయమైన నష్టాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది' అని ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 2024లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్ చేసిన భావప్రకటనా స్వేచ్ఛ, సంఘం-శాంతియుత సమావేశాలను లక్ష్యంగా చేసుకుని నిరంకుశ చట్టాలు, విధానాలు, ఆచరణల విస్తరణ మానవ హక్కులపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకతకు కేంద్రంగా ఉంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి, తమ అధికారాన్ని పెంచుకోవడానికి, మీడియా సంస్థలను నిషేధించడం ద్వారా, ఎన్‌జిఒలు, రాజకీయ పార్టీలను రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం ద్వారా, 'ఉగ్రవాదం' అనే నిరాధారమైన ఆరోపణలపై విమర్శకులను జైలులో పెట్టడం ద్వారా, మానవ హక్కుల పరిరక్షకులు, వాతావరణ కార్యకర్తలు, గాజా సంఘీభావ నిరసనకారులు, ఇతర అసమ్మతివాదులను నేరస్థులుగా చేయడం ద్వారా భయాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయి. అనేక దేశాలలో భద్రతా దళాలు పౌర అవిధేయతను అణిచివేసేందుకు సామూహిక ఏకపక్ష అరెస్టులు, బలవంతపు అదృశ్యాలు, తరచుగా ప్రాణాంతకమైన బలప్రయోగాన్ని ఉపయోగిస్తున్నాయి. బంగ్లాదేశ్ అధికారులు విద్యార్థుల నిరసనలపై 'కనిపించినప్పుడు కాల్చులు' ఆదేశాలు జారీ చేయడంతో దాదాపు 1,000 మంది మరణించారు. మొజాంబిక్‌లో భద్రతా దళాలు వివాదాస్పద ఎన్నికల తర్వాత సంవత్సరాలలో నిరసనలపై అత్యంత దారుణమైన అణచివేతను ప్రారంభించడంతో కనీసం 277 మంది మరణించారు. టర్కి నిరసనలపై పూర్తి నిషేధాలు విధించింది. శాంతియుత ప్రదర్శనకారులపై చట్టవిరుద్ధమైన, విచక్షణారహితమైన బలప్రయోగం కొనసాగిస్తోంది. అయితే, అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కొన్ని మానవ హక్కులను నిలిపివేసి, యుద్ధ చట్టాన్ని ప్రకటించినప్పుడు దక్షిణ కొరియాలో ప్రజాశక్తి ప్రబలంగా ఎదురు తిరిగి ఆయనను పదవి నుండి తొలగించారు. భారీ ప్రజా నిరసనల తర్వాత ఆ చర్యలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఘర్షణలు పెరిగేకొద్దీ ప్రభుత్వ దళాలు, సాయుధ సమూహాలు ధైర్యంగా యుద్ధ నేరాలకు పాల్పడుతున్నాయి. అంతర్జాతీయ మానవతా చట్టం, ఇతర తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడుతూ ఉండడంతో లక్షలాది మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేసిన మారణహెూమాన్ని ఒక మైలురాయి నివేదికలో నమోదు చేసింది. వెస్ట్‌బ్యాంక్‌లో దాని వర్ణవివక్ష, చట్టవిరుద్ధమైన ఆక్రమణ వ్యవస్థ మరింత హింసాత్మకంగా మారింది. రష్యా 2024లో అంతకు ముందు సంవత్సరం కంటే ఎక్కువ మంది ఉక్రేనియన్ పౌరులను చంపింది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం కొనసాగించింది. నిర్బంధించిన వారిని హింసకు, బలవంతపు అదృశ్యానికి గురిచేసింది. సూడాన్ ప్రభుత్వ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మహిళలు, బాలికలపై విస్తృతమైన లైంగిక హింసను ప్రయోగించాయి. ఇవి యుద్ధ నేరాలు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే నేరాలకు సమానం. సూడాన్‌లో రెండు సంవత్సరాల అంతర్యుద్ధం కారణంగా మరెక్కడా లేని విధంగా అంతర్గతం గా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 11 మిలియన్లకు పెరిగింది. అయినప్పటికీ, ఆ వివాదం దాదాపు మొత్తం ప్రపంచ ఉదాసీనతకు దారితీసింది. రోహింగ్యాలు మయన్మార్‌లో జాత్యహంకార దాడులను ఎదుర్కొంటూనే ఉన్నారు. దీనివల్ల చాలా మంది రాఖైన్ రాష్ట్రంలోని తమ ఇళ్లనుండి పారిపోయారు. ట్రంప్ పరిపాలన భారీ విదేశీ సహాయ కోతలు విధించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. పొరుగున ఉన్న థాయిలాండ్‌లోని శరణార్థి శిబిరాల్లోని ఆసుపత్రులను మూసివేయడం, పారిపోతున్న మానవ హక్కుల పరిరక్షకులను బహిష్కరణకు గురిచేయడం, సంఘర్షణ నుండి బయటపడటానికి ప్రజలకు సహాయపడే కార్యక్రమాలను ప్రమాదంలో పడేసేలా చేసింది. పారిస్ ఒప్పందాన్ని విరమించుకోవాలన్న అధ్యక్షుడు ట్రంప్ నిర్లక్ష్య నిర్ణయం, ఆయన 'డ్రిల్, బేబీ డ్రిల్' అనే పల్లవి ఈ వైఫల్యాలను మరింత పెంచాయి. 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరం. పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5 ఒసి దాటిన మొదటి సంవత్సరం. దక్షిణాసియా, యూరప్‌ను సర్వనాశనం చేసిన వరదలు, దక్షిణాఫ్రికాను ధ్వంసం చేసిన కరువులు, అమెజాన్ వర్షారణ్యాలను ధ్వంసం చేసిన మంటలు, అమెరికాలో విధ్వంసం సృష్టించిన తుఫానులు ప్రస్తుత స్థాయిలలో కూడా ప్రపంచ తాపన అపారమైన మానవ నష్టాన్ని బయటపెట్టాయి. ఈ శతాబ్దంలో 3ఒసి పెరుగుదల అంచనా వేయడంతో ఇటీవలి కాలిఫోర్నియా కార్చిచ్చులు ఇంటికి దారితీసినట్లుగా, పెరుగుతున్న తీవ్రమైన అసహజ విపత్తుల నుండి తాము రోగనిరోధక శక్తిని కలిగిలేమని ధనిక దేశాలు తెలుసుకోవాలి. ప్రభుత్వాలు కొత్త టెక్నాలజీలను తగినంతగా నియంత్రించడంలో విఫలమవడం, నిఘా సాధనాలను దుర్వినియోగం చేయడం, కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా వివక్ష, అసమానతలను పెంచడం ద్వారా ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మరింత హాని కలిగిస్తున్నాయి. టెక్ సంస్థలు చాలా కాలంగా వివక్ష, నిరంకుశ పద్ధతులను సులభతరం చేశాయి. పైగా, అధ్యక్షుడు ట్రంప్ ఈ ధోరణిని మరింత తీవ్రతరం చేశారు. సోషల్ మీడియా కంపెనీలు రక్షణలను వెనక్కి తీసుకోవాలని ప్రోత్సహించారు. మెటా మూడవ పార్టీ వాస్తవ తనిఖీని తొలగించడం సహా ద్వేషపూరిత, హింసాత్మక కంటెంట్ వ్యాప్తిని అనుమతించే వ్యాపార నమూనాను రెట్టింపు చేశారు. ట్రంప్ పరిపాలన, టెక్ బిలియనీర్ల మధ్య సమన్వయం ప్రబలమైన అవినీతి, తప్పుడు సమాచారం, శిక్షార్హత, కార్పొరేట్ అధికారాన్ని స్వాధీనం చేసుకునే యుగానికి తలుపులు తెరిచే ప్రమాదం ఉంది. తన ప్రమాణ స్వీకారోత్సవంలో టెక్ బిలియనీర్లను ప్రధాన స్థానంలో కూర్చోబెట్టడం నుండి ప్రపంచంలోని అత్యంత ధనవంతుడికి ప్రభుత్వ యంత్రాంగానికి అపూర్వమైన ప్రాప్యతను ఇవ్వడం వరకు, అధ్యక్షుడు ట్రంప్ తన స్వార్థపరులైన, కార్పొరేట్ మిత్రులను మానవ హక్కులు లేదా చట్టపాలన పట్ల కనీస గౌరవం లేకుండా ఉన్మాదంగా ప్రవహించేలా చేస్తారని తెలుస్తోంది అని ఆగ్నెస్ కల్లామార్డ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ట్రంప్ పరిపాలన ఐసిసి ప్రాసిక్యూటర్‌పై విధించిన సిగ్గులేని ఆంక్షలతో శక్తివంతమైన దేశాల నుండి పెరుగుతున్న వ్యతిరేకత ఉన్నప్పటికీ, అంతర్జాతీయ న్యాయం, బహుపాక్షిక సంస్థలు అత్యున్నత స్థాయిలో జవాబుదారీతనం కోసం ఒత్తిడి చేస్తూనే ఉండటం హర్షింపదగిన పరిణామం. గ్లోబల్ సౌత్ ప్రభుత్వాలు అనేక ముఖ్యమైన కార్యక్రమాలకు నాయకత్వం వహించాయి. ఇజ్రాయెల్, గాజా, లిబియా, మయన్మార్, రష్యాలోని సీనియర్ ప్రభుత్వ అధికారులు, సాయుధ సమూహాల నాయకులపై ఐసిసి అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. కాబట్టి మన దారికి ఎవరు అడ్డు వచ్చినా, మనం తమ స్వార్థ ప్రయోజనాలకోసం, విచ్చలవిడిగా ప్రజల మానవ హక్కులను హరించడానికి ప్రయత్నించే పాలనలను ప్రతిఘటించడం కొనసాగించాలి. ఈ గ్రహం మీద ఉన్న ప్రతి ఒక్కరి స్వాభావిక గౌరవం, మానవ హక్కులపై మన ఉమ్మడి నమ్మకంలో మన విస్తారమైన, అస్థిరమైన ఉద్యమం ఎప్పటికీ ఐక్యంగా ఉంటుందని ఆశిద్దాం.



## భారత్‌కు 131మిలియన్ డాలర్ల సైనిక

### విక్రయాలకు అమెరికా ఆమోదం

వాషింగ్టన్ : భారత్ సముద్రయాన భద్రత కోసం 131 మిలియన్ డాలర్ల విదేశీ సైనిక విక్రయానికి (ఎఫ్ఎంఎస్) అమెరికా ఆమోదం తెలిపింది. అధునాతన సీ విజన్ సాఫ్ట్‌వేర్, శిక్షణ మరియు మద్దతు సేవలు ఉన్నట్లు రక్షణ భద్రతా సహకార సంస్థ (డిఎస్‌సిఎ) బుధవారం ఎక్స్‌లో పేర్కొంది. ఈ ఒప్పందంలో భాగంగా భారతదేశ పరిధిలోని సముద్రయానంపై అవగాహన పెంచడంతో పాటు ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. భారతదేశ ఇండో -పసిఫిక్ మారిటైమ్‌పై అవగాహన కోసం సాఫ్ట్‌వేర్, సంబంధిత పరికరాలను 131 మిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో కొనుగోలు చేయడానికి విదేశీ సైనిక అమ్మకాలకు యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ అధికారం ఇస్తుందని ఎక్స్‌లో తెలిపింది. భారత్ మారిటైమ్ అవగాహనతో వ్యూహాత్మక సామర్థ్యాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రస్తుత మరియు భవిష్యత్తు ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొంది.

# చరిత్రకు సమగ్ర నిఘంటువు అక్కిరాజు

ఆధునిక తెలుగు సాహిత్యంలో కథ, నవల, వ్యాసం అలా.. వివిధ ప్రక్రియలలో తమదైన శైలిలో విశిష్టస్థానాన్ని పొందిన రచనా దురందరులు అక్కిరాజు రమాపతిరావు. ఆంధ్రదేశ చరిత్రకకు ఆయన ఒక పరిపూర్ణ నిఘంటువు. ఆయన చేసిన సారస్వత కృషి బహుముఖీన మైనది. గొప్ప రచయిత, కవి, పరిశోధనకర్త, ఎన్నో ప్రక్రియల్లో రచనలని ఆవిష్కరించిన సాహితీవేత్త. మంజుశ్రీ పేరుతో సుపరిచితులైన అక్కిరాజు రమాపతిరావు తెలుగులో ఒక గొప్ప రచయిత. మొదట్లో సృజనాత్మక రచనలు కొన్ని చేసినా, క్రమేపీ పరిశోధనా రచనలు, జీవిత చరిత్రలు, సంపాదక వ్యాసాలు, సాహితీ విమర్శ మొదలైన ప్రక్రియలలో - దరిదాపుగా 60 పుస్తకాలవరకూ రచించారు. డా. రమాపతిరావు గుంటూరు జిల్లాలోని వేమవరంలో 1936 మే నెల 4వ తేదీన పండితవంశజులైన అక్కిరాజు రామయ్య, అన్నపూర్ణ లకు జన్మించారు. ఉన్నత పాఠశాల చదువులు నరసరావు పేటలో పూర్తిచేసి ఎస్. ఎస్. ఎన్. కళా శాలలో బి.ఏ వరకు చదివారు. 1964 లోనే "వీరేశలింగం పంతులు - సమగ్ర పరిశీలన" థీసిస్ కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం వీరికి డాక్టరేట్ పట్టా ఇచ్చింది. ఆయన మొట్టమొదటి రచనే గొప్ప పరిశోధనా గ్రంథం అయ్యింది. రమాపతిరావు హైదరాబాదు న్యాసైన్సు కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా, తెలుగు అకాడమీలో పరిశోధనాకారిగా, ఉపసంచాలకులుగా పనిచేశారు. 34 సంవత్సరాలు పనిచేసి 1994లో పదవీ విరమణ పొందారు. 2008 నించీ 2012 దాకా 5 సంవత్సరాలు సాహిత్య అకాడెమీ తెలుగు సమన్వయ కర్తగా పని చేశారు. నేషనల్ బుక్ ట్రస్టు కార్యనిర్వాహక మండలి సభ్యులుగా ఉన్నారు. ఎనభై ఏళ్ల పైబడిన జీవితంలో రెండు వందల పైచిలుకు చిన్న, పెద్ద గ్రంథాలు రచించారు. ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదం చేసిన కవుల, చరిత్ర కారుల, సాంఘిక సంస్కర్తల, భాషావేత్తల జీవిత విశేషాలు తెలుసుకోవాలన్నా, ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవన సమగ్ర స్వరూపాన్ని దర్శించాలన్నా అక్కిరాజు రమాపతిరావు గ్రంథాలు సమగ్ర సమాచారాన్ని అందిస్థాయి. కందుకూరి వీరేశలింగం సారస్వతాన్ని పరిశీలించిన వారిలో ప్రథములు రమాపతిరావు. ఆయన రచించిన 'సారస్వత ప్రబంధం 'దేశ, విదేశ విద్వాంసుల ప్రశంసలు పొందింది. ఆయన రచనలు సారస్వత, ఆధ్యాత్మిక రచనలు. జారుడు మెట్లు, ఋణాను బంధం ... మొదలైన పది నవలలు, మైథిలి, మంచు కురిసిన రాత్రి ... మొదలైన ఆరు కథా సంపుటాలు రచించారు. పాల్కురికి సోమనాథుడి పండితారాధ్య చరిత్రలోని దీక్ష, పురాతన ప్రకరణాలను 2003 సంవత్సరంలో తెలుగు వచనంలోకి అనువదించారు. ప్రముఖ సాహిత్య సామాజిక వార పత్రిక- 'తెలుగు స్వతంత్ర' లో 1953లో మొదలై, సుమారు 65 ఏళ్ల సాహిత్య కృషిలో వివిధ దైనిక, వార,మాస పత్రికల్లో నాలుగు వేల పైచిలుకు ప్రచురింపబడ్డాయి.. వ్యావహారిక భాషా వికాసం - చరిత్ర" అనే పరిశోధవా గ్రంథానికి 1971లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. వివిధ ప్రక్రియలకు సంబంధించి 140 (నూట నలభై) గ్రంథాలు వీరివి ప్రచురితమయ్యాయి. ప్రతిభా మూర్తులు' అనే పేరుతో 150 మంది తెలుగు సాహిత్య సామాజిక మూర్తులను చిత్రించారు. 200 పైగా రేడియో కార్యక్రమాలు చేశారు. వీరి రెండు నవలలు ఆకాశవాణి విజయవాడ, హైదరాబాదు, చెన్నై కేంద్రాలనుంచి ధారావాహికంగా ప్రసారమయ్యాయి. అక్కిరాజు సాహిత్యంలో చేసిన అవిరళ కృషిని గుర్తించి ఎన్నో సంస్థలు అవార్డు లిచ్చి సత్కరించాయి. కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్తువారి సమగ్ర రచనా పురస్కారం, అమెరికా వంగూరి ఫౌండేషన్ వారి పురస్కారాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డ్, తెలుగు విశ్వవిద్యాలయం ఇచ్చిన మూడు పురస్కారాలు (మూడుసార్లు) వంటివి పేర్కొనదగినవి.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# దేవాదుల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేస్తాం





**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**దేవాదుల పంపు హౌజ్ లో వివిధ అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దేవాదుల ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేశారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటిపారుదల శాఖ ఈఎన్సి అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేయూ అనుబంధ పీజీ సెంటర్ లలో పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రారంభించాలి

**కెయు రాజనీతీ శాస్త్ర విభాగధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కు వినతిపత్రం**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ అనుబంధ పీజీ సెంటర్ లు అయిన ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్ లతో పాటు ఇతర పీజీ సెంటర్ లలో ఎం.ఏ పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రవేశ పెట్టి, పేద విద్యార్థులకు, సుదూర ప్రాంత విద్యార్థులకు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ క్యాంపస్ విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్యకి కేయూ పరిశోధక విద్యార్థులు ప్రతినిధి బృందంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భావిభారత విద్యార్థుల కు రాజనీతి శాస్త్రం కోర్స్ ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేయూ రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థులు డా. మోహన్ రెడ్డి, తాళ్ళపెల్లి నరేష్, బి.నరసింహరావు, మాదాసిరమేష్, కె.ప్రసాద్, కల్లేపెల్లి ప్రశాంత్, జి.సురేష్, అంకిళ్ల శంకర్, కవిత, అరుణ, రుబీనా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూజి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్, పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు.

## నేడే నీట్ పరీక్ష

**రెండు పరీక్ష కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా నీట్ పరీక్ష నిర్వహణ కోసం కేటాయించిన హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల, కాకతీయ ప్రభుత్వ కళాశాలలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించి ఆయా కేంద్రాలలో పరీక్షా నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## పార్టీకోసం కష్టపడిన వారికి గుర్తింపు

**కాంగ్రెస్ గెలుపు కోసం కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయి**
**ఎమ్మెల్యే నాయిని**




**హన్మకొండ జిల్లా**

పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియ నేపథ్యంలో పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారందరికీ సముచిత ప్రాధాన్యం లభిస్తుందని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశానికి పిసిసి అబ్జర్వర్లు హన్మకొండ జిల్లా పార్టీ సంస్థాగత ఇంచార్జిలు కే. వినయ్ రెడ్డి, మక్సూద్ అహ్మద్, వరంగల్ ఎం.పి. కడియం కావ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీలను ఏర్పాటు చేసే కార్యక్రమం ప్రారంభమైందని ముందుగా జిల్లా స్థాయి పార్టీ సమావేశం నిర్వహించామని, అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు పూర్తి చేస్తామని అలాగే కార్యకర్తలు నిరాశ పడవద్దని, పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తిస్తామని, డివిజన్ స్థాయి మరియు బూత్ స్థాయి నాయకులే పార్టీకి పునాదని అన్నారు. వరంగల్ ఎంపి కడియం కావ్యా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవ చేయాలనే ఆలోచన విధానం ప్రజల అవసరాలను తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళు మాదిరిగా నడిపిస్తూ ఉందన్నారు. హన్మకొండ జిల్లా పార్టీ సంస్థాగత ఇంచార్జిలు కే. వినయ్ రెడ్డి, మక్సూద్ అహ్మద్ మాట్లాడుతూ డివిజన్ స్థాయి మరియు బూత్ స్థాయి కేడర్ ను మరింత బలోపేతం దిశగా పార్టీ అడుగులు వేస్తోంది. పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థలు, మున్సిపాల్ ఎన్నికల్లో సత్తా చాటాలని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెల్లాలి కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ విశ్వవిద్యాలయ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య ను సన్మానిస్తున్న ఉద్యోగులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉద్యోగ విరమణ తరువాత కుటుంబం తో ఆనందకరమైన జీవితం గడపాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షతన, సెనెట్ హాల్ లో మే 3 వ తేదిన, ఫైనాన్స్ ఆఫీసర్ గా పదవి విరమణ చేసిన తోట రాజయ్య సన్మాన సభ లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, ఉద్యోగ జీవితం లో తాను చేసిన పని అ ఉద్యోగికి మంచి సంతృప్తిని ఇస్తుంది అన్నారు, తోట రాజయ్య అందరి ఉద్యోగులకు ఆదర్శప్రాయుడు అన్నారు, ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, ఒప్పంద ఉద్యోగులు ఘనంగా సన్మానించారు, అధికారులు పాల్గొన్నారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు భద్రకాళి చెరువు సందర్శన అభివృద్ధి పనులపై సమీక్ష, అమ్మవారికి ప్రత్యేక పూజలు

**వరంగల్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం వరంగల్ నగరంలో ఉన్న భద్రకాళి చెరువును స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి, అధికారులతో భద్రకాళి చెరువులో సందర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. చేరువు చుట్టూ నడక మార్గం, తీర ప్రాంత అభివృద్ధి, పర్యాటక సౌకర్యాలు, ప్రదర్శన గ్యాలరీలు, లైటింగ్ వ్యవస్థల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రులు, పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ప్రజలకు ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా భద్రకాళి చెరువును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. అనంతరం మంత్రులు, ఉత్తమ్, పొంగులేటి ఎమ్మెల్యేలతో కలిసి భద్రకాళి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. మంత్రులు రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి, సుభిక్షత కోసం అమ్మవారిని ప్రార్థించారు.



# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య







**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్ నుండి జక్రియా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో పాల్గొని హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నదని, దేశ లౌకిక స్వభావానికి సవాల్ విసిరే ఇలాంటి చట్టాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డాక్టర్ కావ్య పిలుపునిచ్చారు.

# మిగులు భూమిని మింగేశారు

**పంచాయతీ పాలకవర్గాలు లేక మితిమీరుతున్న కబ్జాదారులు..**
**ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తుల వేడుకలు**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

గూడు లేని నిరుపేదలకు గత ప్రభుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మి గులు భూములను కొందరు కబ్జాదా రులు మింగేశారు.వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా,ఐనవోలు మండలం, కక్కిరాలపల్లి గ్రామంలో గత ప్రభుత్వాలు ప్రభుత్వ భూములతో పాటు ప్రై వేట్ వ్యక్తుల నుండి భూమిని కొను గోలు చేసి తిరిగి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయగా మిగులు భూములు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్నట్లు గ్రామ పూర్వీకులు చెబు తున్నారు.కాగా ఊర చెరువు క ట్టకింద సర్వే నెంబర్ 2,6 లో 4 ఎకరాల 06 గుంటల భూమిలో డబుల్ బెడ్రూం ఇండ్లకి,1ఎకరం పల్లె ప్రకృతి వనానికి పోగా ఎని మిది గుంటల మిగులు భూమి ఉన్నట్లు సర్వే మ్యాప్ ఆధారంగా తెలుస్తుంది.ఎస్సీ కాలనీ 9వ వా ర్డులో మెయిన్ రోడ్డుకు అనుకొని దళితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా మిగులు భూమి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం లేక పో వడంతో అడిగే వారు కరువై అదునుగా భావించిన కొందరి కబ్జాదారుల కన్ను అట్టి మిగులు భూము లపై పడి ఆక్రమించుకున్నారని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ మిగులు భూమి పక్కన ఉన్న వారి మధ్య అట్టి భూమి కోసం తరచు గొడవల కా రణంగా ఓ మహిళను కొట్టడంతో ఆస్పత్రి పాలైనట్లు ప్రజలు చర్చిం చుకుంటున్నారు.గతంలో ప్రభుత్వ మిగులు భూములపై వార్త దినప త్రికలో ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో కబ్జాదారుల ఆగడాలకు అ డ్డు అదుపు లేకుండా పోయింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడి గ్రామ పంచాయతీ ఆధీనంలోకి తీసుకొని ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలని గ్రామస్తులు వేడు కుంటున్నారు.దీనిపై వివరణ కోసం తాసిల్దార్ విక్రమ్ కుమార్ ను చర వాణి ద్వారా ప్రయత్నించగా అందు బాటులోకి రాలేదు.గ్రామ పంచాయ తీ కార్య దర్శి నిర్మల్ కుమార్ ను వి వరణ కోరగా ఇట్టి భూములపై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ ను వివరణ కోరగా దళితవాడలో ప్రభుత్వ మిగులు భూమి కోసం పలుమార్లు పలువురి మధ్య గొడవలు జరగగా ఘటన స్థ లాన్ని సందర్శించి అట్టి భూమిని గ్రా మపంచాయతీ ఆధీనంలో కి తీ సు కుని సరిహద్దులు నిర్ణయించే వరకు ఎవరు కూడా వినియోగించు కోవద్ద ని ఇట్టి విషయాన్ని పంచాయతీ సెక్రె టరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.



# సూర్యప్రభ వాహనంపై భద్రకాళి అమ్మవారిని దర్శించిన భక్తులు





**వరంగల్ జై భీమ్ న్యూస్**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని సూర్యప్రభ వాహనంపైన సాయంకాలం హంస వాహనంపైన ఊరేగింపు జరిపారు. జయచంద్ర దివాకరనేత్రధరే అని శాస్త్రాలు అమ్మవారిని స్తుతిస్తున్నాయి. సూర్యచంద్రులను అమ్మవారు నేత్రములుగా కలిగి ఉన్నదని దీని అర్ధం. ప్రకాశానికి ప్రతీక సూర్యుడు. ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ అని పురాణాలు చెబుతున్నాయి. సూర్యప్రభ వాహనంమీద సేవింప బడుతున్న అమ్మవారిని దర్శించిన భక్తుల జీవితం దేదీప్యమానంగా ఉంటుంది. మంచి ఆరోగ్యం, కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి. నేత్రరోగాలు పోతాయి, అంతర్దృష్టి, బాహ్యదృష్టి బాగా పనిచేస్తాయి. హంస జ్ఞానానికి ప్రతీక. పాలలోని నీళ్ళను వదిలేసి కేవలం పాలు మాత్రమే స్వీకరిస్తుంది హంస. దీన్నే క్షీరనీర న్యాయం అంటారు. హంస వాహనం మీద ఊరేగింపబడుతున్న అమ్మవారిని సేవించిన వారికి విచక్షణా జ్ఞానం బాగా పెరుగుతుంది. తద్వారా ధర్మాధర్మ విచక్షణ కలిగి సమాజ హితముగా ప్రవర్తిస్తారని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు. సూర్యుడు జగత్తుకు వెలుగు ప్రసాదిస్తూ అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను తరింపజేస్తాడు. పగలంతా తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో అలసియున్న జీవులకు చంద్రుని వెన్నెల చల్లదనం స్వాంతన చేకూరుస్తూ గాఢ నిద్రను అందించడమేగాక అలసట నివారించి శక్తిమంతులను జేస్తుంది. ఆ దివారాత్రములకు అధిపతులైన సూర్యచంద్రులను నేత్రములుగా ధరించి సకల ప్రాణుల జీవన వ్యవహారాలను నియంత్రిస్తుంది జగన్మాత. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా వరంగల్ జిల్లా సగర (ఉప్పర) సంక్షేమ సంఘం వారు వ్యవహరించారు. శనివారం బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేశారు. పూజానంతరం ఎం.ఎల్.ఏ రాజేందర్ రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సగరకుల ప్రముఖులలో సీత కమలాకర్రావు, గుజ్జారి అరుణ్కుమార్, వడ్లకొండ కుమారస్వామి, కొల్లూరు మధుకర్, సీత దుర్గాప్రసాద్, నలుబోలు శంకర్, తైలం వేణుగోపాలస్వామి, మంగనూరి బాబూరావు, రఘు, తాడిశెట్టి విద్యాసాగర్, గుంటి శ్రీను, వీరగంటి రవీందర్, నెక్కొండ కిషన్, గాండ్ల స్రవంతి, గుంటి స్వప్న, సీత శ్యామల, కురిమిండ్ల రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం హనుమకొండ జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రులు గౌరవనీయులు శ్రీ ఉత్తమ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు శనివారం ఆలయానికి విచ్చేసి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీరి వెంట వరంగల్ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎంఎల్ఏ కె.ఆర్. నాగరాజు, పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి, డోర్నకల్ ఎంఎల్ఏ రాంచంద్రనాయక్, స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, ఐఏఎస్, వరంగల్ కలెక్టరు సత్యశారదా దేవి, ఐఏఎస్, మున్సిపల్ కమీషనర్ అశ్వినీ తానాజీ వాకడే తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరిగేషన్ అధికారులను చెరువు పూడికతీత పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు మరియు మాడవీధులు పురోగతిని పరిశీలించి తమ హర్షం వ్యక్తం చేశారు.

## ఆటో కార్మికులకు యూనిఫార్మ్స్ పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండ ప్రజా భవన్ (ఎంఎల్ఏ.) క్యాంపు ఆఫీస్ లో శనివారం రోజు హన్మకొండ జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కీతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యం లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ కాకతీయ ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లకు యూనిఫార్మ్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో కాకతీయ ఆటో యూనియన్ నుండి దేవేందర్ రెడ్డి , రైకంటి రఘు ,అంకుష్ అలీ ,కుమార్ సయెద్ ఘోస్, ఆనంద్ పాల్గొన్నారు.

## కేయూలో సంఘాల స్వాతికి డాక్టరేట్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో సపరింగ్ అండ్ ప్రొటెస్ట్ ఇన్ సెలెక్ట్ నవల్స్ ఆఫ్ గీత హరిహరన్ అండ్ అనిత నాయనాయర్ అనే పరిశోధన గ్రంథాన్ని డాక్టర్ దీపా జ్యోతి పర్యవేక్షణలో సమర్పించినందుకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణధికారి డాక్టర్ కట్ల రాజేందర్ సంఘాల స్వాతికి డాక్టరేట్ ప్రకటించారు. స్వాతి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలోనూ, కాకతీయ విశ్వవిద్యాలయం లోని పలు కీలక విభాగాలలో ను పనిచేసే అధికారుల మన్ననలు పొందారు. స్వాతికి డాక్టరేట్ ప్రకటించి నందుకు గాను దూరవిద్య కేంద్రం ఉద్యోగ సంఘం నాయకులు ఉద్యోగులు, కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యోగులుహర్షం వ్యక్తం చేశారు.

## ఆంగ్ల విభాగంలో గోడిశాల సురేష్ కుమార్‌కు డాక్టరేట్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పరిశోధకులు గొడిశాల సురేష్ కుమార్ డాక్టరేట్ సాధించాడు. ఎన్విరాన్మెంటల్ పర్స్పెక్టివ్ ఇన్ ద సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ మార్గరెట్ అట్వుడ్ అనే అంశంపై చేసిన వివరణాత్మక పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ డా.బి. దీప జ్యోతి పర్యవేక్షణలో గొడిశాల సురేష్ కుమార్ పరిశోధన పూర్తి చేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లలో పలు పరిశోధన పత్రాలను సమర్పించారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని భీమారంకు చెందిన గొడిశాల సురేష్ కుమార్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన గొడిశాల సురేష్ కుమార్ ను యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యం పేదల అభివృద్ధి, అవకతవకాలపై కఠిన చర్యలు

**సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా ఇంటి లేని నిరుపేద కుటుంబాలకు భద్రమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, కొన్ని గ్రామాల్లో పథకం అమలులో కొన్ని అవకతవకలు చోటు చేసుకున్నట్లు సమాచారం అందుతున్నాయి. ఈ మేరకు సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్ స్పందిస్తూ %-% ఇందిరమ్మ ఇళ్ల పథకం మానవీయ దృష్టితో మరియు ఇళ్లు లేని పేద కుటుంబలలో వెలుగు నింపడానికి తీసుకువచ్చినది. దీన్ని అనర్హులు స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధం. నిజమైన అర్హులకు ఈ పథకం లభించాల్సిందే. ఎవరికైనా అనర్హులకు కేటాయింపు జరిగినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. ప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా అప్రమత్తంగా ఉన్నది, పథకాలు అనర్హుల హస్తగతం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. పథకాల ప్రయోజనాలు నిజమైన పేదల వద్దకే చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని అనిల్ కుమార్ తెలియజేశారు.

## నిద్రలేని రాత్రులు ప్రధాని మోడీకే కానీ మాకు కాదు

తిరువనంతపరం : కేరళలోని విఝింజామ్ అంతర్జాతీయ సీపోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలామందికి (ఇండియా బ్లాక్ నేతలకు) నిద్ర లేకుండా చేస్తానని పరోక్షంగా కాంగ్రెస్ నేతలనుద్దేశించి మోడీ వ్యాఖ్యానించారు. మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ధీటుగా స్పందించి. నిద్రలేని రాత్రులు ఇండియా బ్లాక్ నాయకులకు కాదని, ప్రధాని నరేంద్ర మోడీకేనని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మేం ప్రశాంతంగా నిద్రపోతాం. నిద్రపోవడం ప్రధాని మోడీకి కష్టతరం కానుంది.' అని వేణుగోపాల్ చెప్పారు. జనగణన అమలు, రిజర్వేషన్‌లపై 50 శాతం పరిమితి తొలగింపు కోసం తాము కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచుతామని అన్నారు.

# ఆ ప్రభుత్వ స్టాక్‌లో పెట్టుబడితో రాబడి వరద

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు మారాయి. ముఖ్యంగా స్థిర ఆదాయాన్ని ఇచ్చే చిన్న మొత్తాల పొదుపు పథకాలతో కాకుండా రిస్క్ ఎక్కువైనా పర్లేదని మంచి రాబడినిచ్చే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడికి తక్కువ రిస్క్ ఉండడంతో పాటు రాబడినిచ్చే మంచి స్టాక్స్ కోసం యువత అన్వేషిస్తున్నారు. ఇలాంటి వారికి ఓ ప్రభుత్వ రంగ స్టాక్ అధిక రాబడినిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక రాబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు ప్రభుత్వ మద్దతు ఉన్న స్టాక్‌ను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కేవలం ఒక నెలలోనే 49 శాతం వరకు రాబడిని అందించిందని వివరిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి త్రైమాసికంలో బలమైన పనితీరుతో మెరుగైన రాబడిని అందించింది. ముఖ్యంగా దాని శుద్ధి విభాగంలో ఇది లాభాలను, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను 34 మంది విశ్లేషకులు కవర్ చేస్తున్నారు. వారిలో 22 మంది దీనికి 'కొనుగోలు' రేటింగ్ ఇచ్చారు. ఏప్రిల్‌లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 10 డాలర్లు తగ్గితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ ఆయిల్ ఇన్వెంటరీ నష్టానికి దారితీయవచ్చని ఓ ప్రముఖ పరిశోధన సంస్థ తన నివేదికలో పేర్కొంది. రిఫైనింగ్ మార్జిన్‌లో కొంత బలహీనత ఉన్నప్పటికీ ఈ కంపెనీ మార్కెటింగ్ మార్జిన్‌లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. మార్చి త్రైమాసిక ఫలితాల తర్వాత నిర్వహణ లాభం అంచనాలు వరుసగా 15 శాతం నుంచి 17 శాతం వరకు ఉండవచ్చునిన ఇపుణులు చెబుతున్నారు. అలాగే ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా ఈ స్టాక్‌కు 'కొనుగోలు' రేటింగ్ ఇచ్చి దాని




ప్రస్తుత ధర కంటే దాదాపు 49 వాతం ఎక్కువ ధరను రూ.205గా నిర్ణయించింది. ఇండియన్ ఆయిల్ స్టాక్‌ను 'వ్యూహాత్మక ఆట'గా మోర్గాన్ స్టాన్లీ కంపెనీ అభివర్ణించింది. ఈ స్టాక్ రాబోయే 30 రోజుల్లో గణనీయమైన లాభాలను అందిస్తుందని పేర్కొంటుంది. వంట గ్యాస్‌పై నష్టాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత స్థిరమైన ఇంధన ధరలను సంస్థ అంచనా వేస్తోంది.

ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్టాక్ ఎన్ఎస్ఈలో రూ.142.50 వద్ద ట్రేడవుతోంది. అంటే దాదాపు ఇది 3.37 శాతం పెరిగింది. గత నెలలో స్టాక్ ధర దాదాపు తొమ్మిది శాతం పెరిగింది. 2025లో ఇప్పటివరకు ఇండియన్ ఆయిల్ స్టాక్ 4 శాతం బలపడింది, అయితే గత సంవత్సరంతో పోలిస్తే ఇది 17 శాతం తగ్గింది.

## ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే



అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమివ్వనున్నాయి. ఈ ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడించారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్‌లో 90 కోట్ల డాలర్ల (రూ.7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది. యాపిల్ అక్టోబరు నుంచి తదుపరి సెప్టెంబరు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ అధ్యయన నివేదిక ప్రకారం.. యాపిల్ గత ఏడాది అమెరికా మార్కెట్లో 7.59 కోట్ల ఐఫోన్లను విక్రయించింది. భారత్‌లో తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో అధిక శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. ఈ ఫిబ్రవరి 28తో ముగిసిన మూడు నెలల్లో మన ఐఫోన్ల ఎగుమతుల్లో అమెరికా వాటా 81.9 శాతంగా ఉంది. మార్చిలో ఇది 97.6 శాతానికి పెరిగింది

## భారత వృద్ధికి యుఎస్ టారిఫ్‌ల దెబ్బ




భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా టారిఫ్‌లు ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి అంచనాలను 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.3 శాతానికి పరిమితం చేసింది. వచ్చే 2026–27లోనూ వృద్ధి 6.5 శాతంగానే ఉండొచ్చని విశ్లేషించింది. ఇంత క్రితం ఈ అంచనాలు వరుసగా 6.5 శాతం, 6.7 శాతంగా ఉన్నాయి. ఇటీవల ఆర్‌బిఐ కూడా 2025–26లో భారత వృద్ధి రేటు 6.7 శాతం నుంచి 6.5 శాతానికి కోత పెట్టింది. అమెరికా విధానాలతో నెలకొన్న వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో జిడిపి అంచనాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇది తీవ్ర మందగమనానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరించడం, ట్రంప్ విధానాలపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు నెలకొనడంతో పెం చిన టారిఫ్‌లను 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్ సహా ఇతర దేశాల వృద్ధి అంచనాలను ఎస్అండ్‌పి వెల్లడించింది. అమెరికా, కెనడా, యూరప్, జర్మనీ, ఇటలీ, చైనా, జపాన్, బ్రిటన్ దేశాలపై టారిఫ్‌ల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది అమెరికా జిడిపి 60 బేసిస్ పాయింట్లు (0.60 శాతం) తగ్గి 1.5 శాతానికే పరిమితం కానుందని పేర్కొంది. వచ్చే ఏడాది 1.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. "అమెరికా దిగుమతి సుంకాల పెరుగుదల, వాణిజ్య ప్రతీకారం, కొనసాగుతున్న రాయితీలు, తదనంతరం మార్కెట్‌ల అల్లకల్లోలం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థలను ఆందోళనకు గురి చేస్తోన్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ గ్లోబల్ చీఫ్, ఎకనామిస్ట్ పాల్ గ్రుయెన్ వాల్డ్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలలో వృద్ధి తగ్గుదలకు ప్రమాదం పెరిగినప్పటికీ, అలాగని భారీ మందగమనం ఉంటుందని భావించడం లేదన్నారు. అదే విధంగా ఈ సమయంలో అమెరికా మాంద్యాన్ని ఊహించలేమన్నారు.

## జాడలేని రూ.6,266 కోట్లు..!

పెద్ద నోట్ల రద్దు పేరుతో రాత్రికి రాత్రి రూ.500, రూ.1,000 నోట్లను పూర్తిగా రద్దు చేసి సామాన్యుడిని విలవిలలాడేలా చేసిన చేసిన మోడీ సర్కార్.. వెనక్కి తీసుకున్న రూ.2,000 నోట్ల మార్పిడికి మాత్రం ఏళ్ల తరబడి గడువు ఇస్తోంది. బడాబాబులు ఉపయోగించే ఈ అతిపెద్ద నోటు ఇంకా చెలామణిలో ఉందని రిజర్వ్ బ్యాంక్ పదే పదే ప్రకటించడం విశేషం. 2023 మే 19న రూ.2000 నోట్లను ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంది. ఆ ప్రకటన నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నాయి. అయితే 2025 ఏప్రిల్ 30 నాటికి ఇంకా రూ.6,266 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు మార్కెట్‌లో చెలామణిలో ఉన్నాయని శుక్రవారం ఆర్‌బిఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పెద్ద నోట్లలో 98.24 శాతం తిరిగి వచ్చాయని ఆర్‌బిఐ తెలిపింది. టెక్నికల్‌గా చెలామణిలోనే ఉన్నప్పటికీ.. సాధారణ ప్రజలు, వ్యాపారులు ఎవరూ ఎక్కడ వాడినట్లు కనబడకపోవడం విశేషం. ఇప్పటికీ దేశంలోని 19 ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్పిడికి స్వీకరిస్తున్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది.




## హోమ్‌లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీ గుడ్‌న్యూస్



భారతదేశంలోని ప్రజలకు సొంత ఇల్లు అనేది ఓ ఎమోషన్. సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు చాలా మంది కుటుంబాలు తమ పొదుపుతో పాటు లోన్ తీసుకుని మరీ ఇంటి నిర్మాణానికి పూనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇలా లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గుడ్‌న్యూస్ చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గృహ రుణ రుణ రేటుకు బెంచ్‌మార్క్‌ను 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించింది. ఈ రేటు తగ్గింపు వల్ల ఇప్పటికే ఉన్న రుణగ్రహీతలతో పాటు కొత్త గృహ రుణ గ్రహీతలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9, 2025న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత గృహ రుణ బెంచ్‌మార్క్‌లో ఈ రేటు తగ్గింపు ప్రకటించారు. ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ద్వారా గృహ రుణాలకు వడ్డీ రేటు ఇప్పుడు 8 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ రేటు తగ్గింపు కారణంగా గృహ రుణ వడ్డీ మొత్తం మరింత అందుబాటులోకి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 28 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణంగా గృహ రుణాలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తూ ఉంటారు ఫిక్స్‌డ్ రేటు గృహ రుణాలు, ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలు. ఈ రేటు తగ్గింపు ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు గృహ రుణం బెంచ్‌మార్క్ రేటుపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడల్లా వడ్డీ రేటు సవరించి కొత్త వడ్డీ రేటును వసూలు చేస్తారు. సాధారణంగా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో వచ్చే గృహ రుణాలు పోలిస్తే ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు చౌకగా ఉంటాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల కంటే 1 శాతం నుంచి 2.5 శాతం వరకు ఎక్కువగా ఉంటాయి. ఫ్లోటింగ్ వడ్డీ రేటులో పెరుగుదల, తగ్గుదల తాత్కాలికమే, ఎందుకంటే ఇది మార్కెట్ ట్రెండ్‌లు, బెంచ్‌మార్క్ రేట్ల కదలిక మరియు బ్యాంక్ నిర్ణయించిన దాని ప్రకారం మారుతుంది. గృహ రుణాలు, ఇతర రుణాలు ఇప్పుడు బెంచ్‌మార్క్ రెపో రేటుతో అనుసంధానించి ఉంటాయి. కాబట్టి ఆర్‌బీఐ రెపో రేటుపై తీసుకునే నిర్ణయం మేరకు మీ గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి.

## బంగారం కొనాలనుకుంటున్నారా..?



గత మూడు రోజులుగా దిగివస్తున్న బంగారం ధరలు ఈరోజు మరోసారి స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్, ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి కాస్త ఊరట కలిగిస్తున్నాయి పసిడి ధరలు భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో చెప్పక్కర్లేదు. ధర పెరిగినా.. తగ్గినా ఏమాత్రం లెక్కచేయకుండా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక ఇప్పుడు పెళ్ళి సీజన్ కావడంతో శుభకార్యాల కోసం బంగారం విక్రయాలు మరింత పెరిగాయి. మరోవైపు గత కొన్ని రోజులుగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల బంగారం ధర లక్షకు చేరి పసిడి ప్రియులకు షాకిచ్చిన సంగతి తెలిసిందే. కానీ వారం రోజులుగా గోల్డ్ రేట్స్ నెమ్మదిగా దిగివస్తున్నాయి. నాలుగైదు రోజుల క్రితం భారీగా పడిపోయిన పసిడి ధరలు గత మూడు రోజులుగా స్వల్పంగా తగ్గుతున్నాయి. ఇప్పుడిప్పుడే దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ తగ్గుముఖం పట్టాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన నగరాలు ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,510 ఉండగా.. ఈరోజు ఉదయం స్వల్పంగా తగ్గి రూ.95,500కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,540 వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్?తోపాటు విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లోనూ ఇవే పసిడి ధరలు కొనసాగుతున్నాయి.



# టీ20ల్లో సాయి సుదర్శన్ ప్రపంచ రికార్డు

టీ20ల్లో గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ 2025లోనూ తన బ్యాటింగ్ తో సత్తా చాటుతున్నాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. దీంతో టీ20ల్లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో ఒక్క మ్యాచ్ లో కూడా డకౌట్ కాకుండా రెండు వేల పరుగులు చేసిన తొలి క్రికెటర్ సాయి సుదర్శన్ అరుదైన ఘనతను సాధించాడు. నిన్న రాత్రి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో సుదర్శన్ ఈ ఫీట్ నెలకొల్పాడు. అంతేకాదు, టీ20ల్లో భారత్ తరుపున అత్యంత వేగంగా 2 వేల పరుగులు చేసిన క్రికెటర్ గానూ సాయి రికార్డు నెలకొల్పాడు. కేవలం 54 ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ సాధించి సాయి సుదర్శన్ తొలి స్థానంలో ఉండగా.. 59 ఇన్నింగ్స్ లో ఈ ఘనత సాధించిన సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో నిలిచారు. ఓవరాల్ గా సాయి రెండో స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా బ్యాటర్ మార్ష్ మొదటి స్థానంలో ఉన్నాడు. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ గుజరాత్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. శుభ్‌మన్ గిల్(76), జోస్ బట్లర్(64), సాయి సుదర్శన్(48)లు బ్యాటింగ్‌తో చెలరేగడంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ జట్టును గుజరాత్ బౌలర్లు 186/6 పరుగులకే కట్టడి చేశారు. సన్‌రైజర్స్ బ్యాటర్లలో అభిషేక్ శర్మ(74) తప్ప మరెవరూ రాణించలేక పోయారు. ట్రావీస్ హెడ్(20), హెన్రిచ్ క్లాసెన్(23), నితీశ్ రెడ్డి(20)లు తక్కువ స్కోరుకే ఔటయ్యారు. గుజరాత్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ రెండేసి వికెట్లు పడగొట్టగా.. ఇశాంత్ శర్మ, కోయెట్జి తలో వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో పాయింట్స్ టేబుల్ లో గుజరాత్ రెండో స్థానానికి చేరుకుంది.



# ప్లే-ఆఫ్స్ రేసునుంచి సన్‌రైజర్స్ ఔట్



ప్లే-ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. 2024 సీజన్ రన్నరప్ అయిన సన్‌రైజర్స్ జట్టు గుజరాత్ టైటాన్ నిర్దేశించిన 225 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 6వికెట్లు కోల్పోయి 186పరుగులే చేయగల్గింది. అభిషేక్ శర్మ(74) అర్ధసెంచరీ మినహా మరో బ్యాటర్ రాణించలేకపోయాడు. గుజరాత్ బౌలర్లు సిరాజ్, ప్రసిధ్‌కు రెండేసి, ఇషాంత్, కోర్ట్జెకు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ గెలుపుతో గుజరాత్ ప్లే-ఆఫ్స్‌కు చేరువ కాగా.. సన్‌రైజర్స్ మరో మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ప్లే-ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించింది. అంతకుముందు గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్ తృటిలో అర్ధ సెంచరీని మిస్ చేసుకోగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(76) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్(64) కూడా అర్ధ శతకం బాదడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ జట్టు 6వికెట్ల నష్టానికి 224 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. అర్ధసెంచరీకి చేరువైన సాయి సుదర్శన్‌ను యువ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఔట్ చేసి తొలి బ్రేక్ అందించాడు. కట్ షాట్ ఆడబోయిన సాయి వికెట్ కీపర్ క్లాసెన్ చేతికి చిక్కాడు. దాంతో 87 పరుగుల వద్ద గుజరాత్ తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత జోస్ బట్లర్, శుభ్‌మన్ గిల్‌లు ధాటిగా ఆడుతూ స్కోర్ 100 దాటించారు. షమీ వేసిన 10వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన గిల్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 10 ఓవర్ల ముగిసేసరికి గుజరాత్ జట్టు వికెట్ నష్టపోయి 120 పరుగులు చేసింది. సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు సాయి సుదర్శన్(48), శుభ్‌మన్ గిల్(52 నాటౌట్)లు దంచికొట్టారు. గుజరాత్ జట్టు పవర్ ప్లే 6ఓవర్లు ముగిసేసరికి వికెట్ కోల్పోకుండా 82 పరుగులు చేసింది. ఐపిఎల్ చరిత్రలో గుజరాత్‌కు తొలి ఆరు ఓవర్లలో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఇంతకుముందు 78/0 అత్యుత్తమంగా ఉండేది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు ఆరంభం నుంచే గుజరాత్ బ్యాటర్లు దూకుడు ప్రదర్శించారు. ముఖ్యంగా సాయి సుదర్శన్ కేవలం 23 బంతుల్లోనే 9 ఫోర్ల సహాయంతో 48 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని అందించాడు. జీషన్ అన్సారీ బౌలింగ్‌లో కీపర్ క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి సుదర్శన్ పెవిలియన్ చేరాడు. మరో ఎండ్ లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా విజృంభించి ఆడాడు. గిల్ కేవలం 38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 76 పరుగులు సాధించి జట్టు స్కోరును పరుగులు పెట్టించాడు. ఉనద్కట్ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో సుందర్, తెవాటియా, రషీద్ ఖాన్ (0) వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

## టైటిల్ ఫేవరెట్స్ U F E నే.. కుండబద్దల కొట్టిన టీమిండియా లెజెండ్..



భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ =జదీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2025 ఐపీఎల్ ట్రోఫీ గెలిచే బలమైన జట్టుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుని అభివర్ణించారు. "ఈ సీజన్ టైటిల్ ఫేవరెట్స్ =జదీ నే" అని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా మాట్లాడిన గవాస్కర్, =జదీ సమతుల్యత ఉన్న స్క్వాడ్, స్థిరమైన ప్రదర్శనలపై ప్రశంసలు కురిపించారు. ఈ సీజన్‌లో =జదీ ఆకట్టుకునే ఆటతీరును ప్రదర్శిస్తోంది. రాజత్ పాటిదార్ నేతృత్వంలో ఐపీఎల్ 2025లో ఏడు మ్యాచ్‌లు గెలిచిన తొలి జట్టుగా =జదీ నిలిచింది. మే 3న జరిగే చెన్నై సూపర్ కింగ్స్‌పై మ్యాచ్‌లో విజయం సాధిస్తే, పాయింట్ల పట్టికలో =జదీ టాప్‌కు చేరనుంది. "=జదీ బ్యాటింగ్ బాగా చేసింది, ఫీల్డింగ్‌లోనూ మెరుగ్గా ఉంది. వారికి ముంబై ఇండియన్స్ మాత్రమే పోటీ ఇవ్వగలరు, కానీ వారు ఇప్పుడిప్పుడే ఫామ్‌లోకి వస్తున్నారు. మూడు కఠినమైన మ్యాచులు వారికోసం ఉన్నాయ్. వారు ఆ ఫామ్‌ను కొనసాగిస్తేనే చూస్తాం. కానీ ఇప్పటివరకు చూస్తే, టైటిల్‌కు ప్రధాన పోటీదారు =జదీ నే" అని గవాస్కర్ చెప్పారు. 10 మ్యాచ్‌లలో 7 విజయాలతో, =జదీ ప్రస్తుతం పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆవుట్‌డోర్ మ్యాచ్‌లలో ఓటమి లేకుండానే =జదీ అదరగొట్టింది. గవాస్కర్ అభిప్రాయం ప్రకారం, ముంబై ఇండియన్స్ మాత్రమే రన్ కోసం పోటీ ఇవ్వగల జట్టు. కానీ ముంబై సీజన్‌ను నీరసంగా ప్రారంభించగా, =జదీ ఇప్పటివరకు అద్భుత స్థిరతను చూపించింది. కొత్త కెప్టెన్ రాజత్ పాటిదార్ నాయకత్వంలో, =జదీ 2025లో అత్యంత ఐక్యతతో కూడిన జట్టుగా ఎదిగింది. ఒకరిద్దరిపై ఆధారపడే పాత ఛాయలు పోయాయి. వివిధ మ్యాచ్‌లలో వేరే వేరే ఆటగాళ్లు మెరుస్తూ జట్టును విజయ దిశగా నడిపిస్తున్నారు. 7 విజయాల్లో 5 మంది ఆటగాళ్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు పొందడం దీన్ని నిరూపిస్తోంది. జోష్ హేజిల్వుడ్, క్రుణాల్ పాండ్యా, విరాట్ కోహ్లీ మాత్రమే కాక, టిమ్ డేవిడ్, దేవ్‌దత్ పడిక్కల్, భువనేశ్వర్ కుమార్ లాంటి వారు కూడా కీలక సమయాల్లో నిలబడి =జదీ స్థిరతకు బలాన్నిచ్చారు.

## భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలపై భద్రతా మండలి ఆందోళన

భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొనడంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి) ఆందోళన వ్యక్తం చేసింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితులను చర్చించేందుకు, అభిప్రాయాలు తెలుసుకునేందుకు, ఉద్రిక్తతలను నివారించడంలో సాయపడేందుకు ఇదొక అవకాశమని భద్రతా మండలి అధ్యక్షులు ఎవంగెల్స్ సి.సెకెరిస్ తెలిపారు. ఇరుగుపొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. "సమావేశం జరపాలని అభ్యర్థన వస్తే,.. అప్పుడు ఈ సమావేశం జరగాలనుకుంటున్నాం. ఎందుకంటే మేం చెప్పినట్లుగా, అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇదొక అవకాశంగా వుంటుంది." అని ఆయన వ్యాఖ్యానించారు. పిటిఐ అడిగిన ప్రశ్నకు సమాధానంగా సెకెరిస్ పై విధంగా స్పందించారు. దీనిపై అందరం మాట్లాడుకుంటునే వున్నామని, చాలా త్వరలో సమావేశం జరగవచ్చని భావిస్తున్నామని, అందుకోసం సమాయత్తమవుతున్నామని చెప్పారు. ఐక్యరాజ్య సమితిలో గ్రీక్ రాయబారి అయిన సెకెరిస్ మే మాసానికి భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రీస్ అధ్యక్ష కాలంలో మండలి కార్యకలాపాల గురించి ఆయన చర్చించారు. ఈ అంశంపై మండలిలో సమావేశం లేదా చర్చలు జరపాలని ఎవరి దగ్గర నుండైనా అభ్యర్థనా వచ్చిందా అని ప్రశ్నించగా ఆయన పై వివరణ ఇచ్చారు. పాక్ నుండి జరుగుతున్న తీవ్రవాద కార్యకలాపాలతో భారత్ బాధితురాలవుతోందంటూ పిటిఐ విలేకరి ప్రస్తావించారు. దానిపై సెకెరిన్ మాట్లాడుతూ సూత్రబద్ధంగా తీవ్రవాద చర్యలేవైనా తాము తీవ్రంగా ఖండిస్తామన్నారు. ఈ హేయమైన ఉగ్రదాడిని తాము ఖండించామన్నారు. భారత్, నేపాల్ ప్రభుత్వాలకు, బాధితుల కుటుంబాలకు తాము సానుభూతిని తెలియజేశామన్నారు. ఈ ప్రాంతంలో చెలరేగిన ఈ ఉద్రికత్తల పట్ల తాము తీవ్రంగా ఆందోళన చెందుతున్నామన్నారు. తక్షణమే పరిస్థితులు అదుపు తప్పకుండా ఉద్రిక్తతలు చల్లారాలని మేం కోరుకుంటున్నామన్నారు. గ్రీస్ అధ్యక్షురాలిగా వున్న సమయంలో గనక ఈ అభ్యర్థన వస్తే తప్పకుండా దాన్ని తాము అమలు చేస్తామని చెప్పారు.

## గాయంతో మైదానం వీడిన సీనియర్ పేసర్..



ఐపీఎల్ 2025లో ఇప్పటి వరకు గుజరాత్ టైటాన్స్ తరఫున 7 మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు తీసిన ఇషాంత్ శర్మ గాయం పాలయ్యాడు. దీంతో మంచి జోరుమీదున్న ఆ జట్టు విజయాల మీద ఆయన గాయం ఎఫెక్ట్ చూసే అవకాశముంది. శుక్రవారం %ా=౧%పై గెలిచినప్పటికీ, మళ్లీ విజయం సాధించిన +ుకు ఈసారి ఆందోళన కలిగించిన విషయం.. జట్టులో అత్యంత అనుభవజ్ఞులైన బౌలర్లలో ఒకరైన ఇషాంత్ శర్మ తన ఎడమ కాలు గాయంతో మ్యాచ్ చివరి ఓవర్లో మైదానాన్ని వదలాల్సి వచ్చింది. ఈ ఘటన రెండో ఇన్నింగ్స్‌లో చోటుచేసుకుంది. అప్పటికే గుజరాత్ విజయం దాదాపుగా ఖరారైన వేళ, ఇషాంత్ తన ఫాలోత్రూ సమయంలో కింద పడిపోవడంతో కాలికి దెబ్బ తగిలింది. గాయం తర్వాత, ఫిజియో సపోర్ట్ స్టాఫ్ సహాయంతో ఇషాంత్ మైదానం నుంచి వెళ్లిపోయాడు. మిగిలిన ఓవర్‌ను స్పిన్నర్ ఆర్ సాయి కిషోర్ పూర్తి చేశాడు. చివరికి శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని +ు జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇషాంత్ శర్మ 3.2 ఓవర్లలో 1 వికెట్ తీసి 35 పరుగులు ఇచ్చాడు. ప్రస్తుతం గాయం స్వభావం లేదా తీవ్రతపై ఎటువంటి స్పష్టత లేదు. అది కేవలం క్రాంప్ కావచ్చని భావిస్తున్నారు. ఇప్పటివరకు 7 మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు మాత్రమే తీసినప్పటికీ, ఆయన పాత్ర గణాంకాలకంటే మించిందే. ఇతరవైపు, గుజరాత్ టైటాన్స్ 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా అర్హత సాధించింది. వారు పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉండి, ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలివున్నాయి. గ్రూప్ దశలో టాప్ 2లో ఫినిష్ చేసే అవకాశముంది. ఖూా 2025 ట్రోఫీ గెలిచే బలమైన అభ్యర్థులలో +ు ఒకటి. ఇక మ్యాచ్ విషయానికొస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం దాదాపుగా 16వ ఓవర్లోనే ఖరారైంది. ప్రసిద్ధ్ కృష్ణ తెలివైన సీమింగ్ డెలివరీతో హైన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేయడంతో గేమ్ +ు వైపు తలకిందులైంది. అయినప్పటికీ, గుజరాత్ ఆటగాళ్లు మ్యాచ్ ముగిసే వరకు పూర్తి ప్రాణంతో ఆడారు. చివరి కానీ ఒక ఓవర్లో, ముహమ్మద్ సిరాజ్ లాంగ్ ఆఫ్ నుండి పరుగెత్తి బౌండరీని అడ్డుకున్నాడు. అదే సమయంలో, చివరి ఓవర్లో రషీద్ ఖాన్ డీప్ మిడ్‌వికెట్ నుంచి పరుగెత్తి క్యాచ్ తీసేందుకు ప్రయత్నించాడు, అయితే క్యాచ్‌కు చాలా దూరంలో ఉండిపోయాడు.

## బెన్ స్టోక్స్‌కు పగ్గాలు

జింబాబ్వేతో జరిగే ఏకైక టెస్టుకు ఇంగ్లండ్-వేల్స్ క్రికెట్ బోర్డు జట్టును ప్రకటించింది. 13 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును శుక్రవారం వెల్లడించింది. సీనియర్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌కు పగ్గాలు అప్పగించిన ఇసిబి.. 27 ఏళ్ల పేసర్ సామ్ కుక్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు కల్పించింది. కుక్‌తో పాటు జోర్డాన్ కాక్స్‌ను కూడా ఈ మ్యాచ్‌కు ఎంపిక చేసిన సెలక్టర్లు.. జోష్ టంగ్‌కు కూడా తిరిగి పిలుపునిచ్చారు. కాగా కౌంటీ క్రికెట్‌లో సామ్ కుక్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఎస్సె.క్స్‌పేస్ బౌలర్ కౌంటీల్లో ఇప్పటికే 318 వికెట్లు తీశాడు. అదే విధంగా ఇంగ్లండ్ లయన్స్ తరఫున ఆస్ట్రేలియా-ఎ జట్టుతో మూడు మ్యాచ్‌లలో కలిపి సామ్ కుక్ 13 వికెట్లు పడగొట్టాడు. జోర్డాన్ కాక్స్ 2024లో న్యూజిలాండ్‌తో నవంబర్ నాటి మ్యాచ్‌లో ఆడాల్సి ఉండగా.. ప్రాక్టీస్ సెషన్‌లో కుడిచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో అప్పుడు అవకాశం కోల్పోయాడు. జోష్ టంగ్ విషయానికొస్తే.. 2023లో ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో భాగంగా లార్డ్స్ టెస్టు తర్వాత మళ్లీ జాతీయ జట్టుకు ఆడలేదు. కాగా స్వదేశంలో జింబాబ్వేతో టెస్టుతో కెప్టెన్ బెన్ స్టోక్స్ తిరిగి ఆటలో అడుగుపెట్టనున్నాడు. 33 ఏళ్ల స్టోక్స్ గత కొంతకాలంగా గాయాల బారినపడి కోలుకున్నాడు. మే 22-25 వరకు సొంతగడ్డపై ఇంగ్లండ్ జింబాబ్వేతో నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ ఆడనుంది.



## దక్షిణాఫ్రికాపై శ్రీలంక గెలుపు

మహిళల ముక్కోణపు సిరీస్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టు శుభారంభం చేసింది. ప్రేమదాస స్టేడియంలో దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను శ్రీలంక బౌలర్లు మల్కి మధరా(4/50), విహాంగ(3/41) రాణించారు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 235పరుగులే చేసింది. లారా గుడైల్(46), ట్రయాన్(35), లూస్(31)కి తోడు డెర్క్సెన్(61) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. ఆ లక్ష్యాన్ని శ్రీలంక మహిళల 46.3ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించారు. ఓపెనర్, కెప్టెన్ ఆటపట్టు(6) నిరాశపరిచినా.. పెరీరా(42), గుణరత్నే(29) ఆదుకున్నారు. వీరిద్దరికి తోడు హర్షిత(77), కవిషా దిల్హారి(61) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. దీంతో శ్రీలంక జట్టు 46.3ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 237పరుగులు చేసి విజయం సాధించింది. దక్షిణాఫ్రికా బౌలర్లు మాబాకు రెండు, క్లాస్, క్లార్క్, లూస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్షితకు దక్కింది. ఆదివారం భారత్-శ్రీలంక జట్ల మధ్య రెండో లీగ్ మ్యాచ్ జరగనుంది.



జై భీమ్ POWER OF PEOPLE

## యాక్సిడెంటల్ హీరోని



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తాజాగా ఆంగ్ల మీడియాకి ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఆయన తన జీవిత ప్రయాణం గురించి అనేక విషయాలు మాట్లాడారు. 'నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటున్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృథా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా. 'నటనపై నేను ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయినా నేను వెనక్కి తగ్గలేదు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి మోడలింగ్ చేశాను. మా కుటుంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా చాలా విమర్శలు ఎదుర్కొన్నాను. పట్టుదలతో అన్నిటిపై పట్టు సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను' అని అజిత్ ఆ ఇంటర్వ్యూలో ఎన్నో విషయాలు ముచ్చటించారు.

## మలయాళ నటుడు విష్ణు ప్రసాద్ మృతి



ప్రముఖ మలయాళ టెలివిజన్ నటుడు విష్ణు ప్రసాద్(49) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతున్న ఆయన కొచ్చిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. ఆయనకు కాలేయ మార్పిడి అవసరం అయింది. మలయాళ టెలివిజన్ కళాకారుల సంఘంలోని ఆయన స్నేహితులతో కలిసి కుటుంబం కాలేయ మార్పిడి కోసం ఏర్పాట్లు చేసింది. ఆస్టర్ మెడ్సిటీ ఆసుపత్రిలోని ప్రజా సంబంధాల విభాగం ప్రకారం, తెల్లవారుజామున 1.09 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారని తెలిపారు. విలన్ పాత్రల ద్వారా ఆయన సినిమా, టెలివిజన్ పరిశ్రమలో ప్రాముఖ్యతను సంతరించుకున్నారు. వివిధ మలయాళ టెలివిజన్ సీరియల్స్‌లో నటించడంతో పాటు విష్ణు కాశీ, కైయేతుమ్ దూరతు, లయన్, రన్‌వే, మంపజకాలం, బెన్ జాన్సన్ మరియు లోకనాథన్ ఐఎఎస్  వంటి సినిమాల్లో నటించారు.

## లవ్, రొమాన్స్, థ్రిల్లర్ అంశాలతో..

శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా... విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏయు అండ్ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి కాంబినేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. అయితే 'కిల్లర్' మూవీ గ్లింప్స్ తెలుగుతో పాటు కన్నడ భాషల్లో రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్ తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 'కిల్లర్' మూవీ గ్లింప్స్‌లో ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేథస్సు రహస్యాలు వెల్లడించారు. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్‌తో తెలుస్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్ ఫుల్ డైలాగ్ తో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకుంటున్న కిల్లర్ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.



# ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమా



ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళు తున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమేడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ఇతర ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్‌ను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది. నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది"అని అన్నారు.

## ఆదిపురుష్ దర్శకుడి విచిత్ర వాదం

కొందరు దర్శకులకు తాము తీసింది ఫ్లాపని ఒప్పుకోవాలంటే మహా కష్టంగా అనిపిస్తుంది. ఏదో ఒక సాకు చెప్పి తాము తీసింది మంచి సినిమాని చెప్పుకునే తాపత్రయం ఎక్కువగా ఉంటుంది. ఆదిపురుష్ దర్శకుడు ఓం రౌత్ ఈ క్యాటగిరీలోకే వస్తాడు. తాజాగా జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ లో పాల్గొన్న ఇతను ఒక కొత్త భాష్యం చెప్పాడు. ఈ సినిమా తెలుగు హక్కులు 120 కోట్లకు అమ్ముడుపోయాయని, అంటే ఎక్కువ శాతం ప్రజలు చూశారని, ఒక మేకర్ అధికంగా రీచ్ తెచ్చుకోవడమే కోరుకుంటాడని, ఆ రకంగా తన లక్ష్యం నెరవేరినట్టేననే కవర్ చేసుకోవడం చూసి ప్రభాస్ అభిమానులకు నోటమాట రావడం లేదు. ఎందుకంటే ఇదే ఆదిపురుష్ గురించి ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో సైఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ కొడుక్కు ఈ సినిమా చూపించాక క్షమాపణ అడిగానని, వాడు చూసిన లుక్కు అలా ఉందని, తర్వాత తన సారీని అంగీకరించాడని చెప్పుకొచ్చాడు. అంటే రావణుడిగా అంత గొప్ప పాత్ర దక్కిన సైఫ్ నోటి వెంటే ఈ మాట వచ్చిందంటే అది ఎంత దారుణంగా డిజైన్ చేయబడిందో వేరే చెప్పాలా. దానికి పూర్తి బాధ్యత ఓం రౌత్ దే కదా. ఇదొక్కటే కాదు రిలీజైన టైంలో కంటెంట్ గురించి బోలెడు విమర్శలు వచ్చాయి. డబ్బుల సంగతి ఏమో కానీ రామాయణాన్ని ఇంత బ్యాడ్ గా చూపిస్తారా అంటూ హిందూ వర్గాలు ఓం రౌత్ మీద భగ్గుమన్నాయి. ఆయన చెప్పిన లెక్కన ఒక సినిమా భారీ రేటుకు అమ్ముడుపోతే అది డిజాస్టర్ అయినా సరే హిట్టయ్యిందని ఒప్పుకోవాలన్న మాట. లాజిక్ అదిరిపోయింది కదూ. అసలు ఆదిపురుష్ దెబ్బకే ఓం రౌత్ ఇప్పటిదాకా కొత్త సినిమా సెట్ చేసుకోలేదు. ఒక ప్యాన్ ఇండియా మూవీ ప్రతిపాదనలో ఉంది కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు.



## శైలేష్ విలన్లతోనే అసలు సమస్య

బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతున్న హిట్ 3 ది థర్డ్ కేస్ విషయంలో ఏదైనా కొంత అసంతృప్తి కలిగించిన అంశం ఉందంటే అది విలన్ ప్రతీక్ బబ్బర్ దే. నిజానికి శైలేష్ తనదైన బాణీలో క్రైమ్ థ్రిల్లర్లను ప్రెజెంట్ చేస్తున్నాడు కానీ అసలైన ప్రతినాయకుడికి సంబంధించిన బ్యాక్ డ్రాప్ మాత్రం ఇంటెన్స్ గా లేకపోవడం కొంత ప్రభావాన్ని తగ్గిస్తోంది. ఈ సమస్య ఇప్పటిది కాదు. వెంకటేష్ సైంధవ్ లో అదే పనిగా బాలీవుడ్ నుంచి నవాజుద్దీన్ సిద్ధిక్ ని తీసుకొస్తే పెద్ద ఇంపాక్ట్ అనిపించలేదు. అసలు కంటెంట్ వీక్ గా ఉండటం పక్కనపెడితే అలాంటి టెర్రిఫిక్ యాక్టర్ నుంచి ప్రేక్షకులు చాలా పెద్ద ఎత్తున ఆశిస్తారు. కానీ అది నెరవేరలేదు. హిట్ 2 ది సెకండ్ కేస్ లో సుహాస్ మీద నడిపించిన ట్విస్టు షాకింగ్ గా అనిపించినా ఇంకాస్త బలమైన లేయర్లు పడి ఉండాల్సిందనేది విశ్లేషకుల మాట. హిట్ 1 ది ఫస్ట్ కేస్ క్లైమాక్స్ లో చూపించిన మలుపు ఊహించనిదే అయినా అక్కడ లేడీ విలన్ తాలూకు థ్రెడ్ అంత సాలిడ్ సబ్జెక్టుకి సూట్ కాలేదనే చిన్న కంప్లయింట్ విమర్శకుల నుంచి వచ్చింది. సరే సక్సెసయ్యాయి కాబట్టి ఇది ప్రస్తావించాల్సిన టాపిక్ కాదనొచ్చు. కానీ ఒకవేళ ఈ సినిమాలు అన్నింటిలో విలన్ మరింత బలంగా ఉండి, పవర్ ఫుల్ ఆర్టిస్టులు తోడైతే నెక్స్ట్ లెవెల్ కు వెళ్ళేదనే కామెంట్స్ ని కొట్టి పారేయలేం. సో ఇది జాగ్రత్త పడాల్సిన పాయింట్. కార్తీతో హిట్ 4 ది ఫోర్త్ కేస్ కన్నా ముందు శైలేష్ కొలను వేరే సినిమా చేయబోతున్నాడు. నాగార్జునకు ఒక లైన్ చెప్పాడనే టాక్ ఉంది కానీ ఫైనల్ వెర్షన్ ఇద్దరికీ సంతృప్తిగా అనిపిస్తే పట్టాలు ఎక్కే అవకాశం లేకపోలేదు. వరసగా హిట్ సిరీస్ లు చేసుకుంటూ పోవడం కరెక్ట్ కాదు కాబట్టి మధ్యలో జానర్ మార్చాలి. శైలేష్ అదేపనిలో ఉన్నాడు. ఎలివేషన్లే ట్రెండ్ గా మారిపోయిన జమానాలో హీరోతో పాటు విలన్ కు కూడా అంతే ప్రాధాన్యం ఉండేలా చూపిస్తేనే మాస్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతోంది. మరి శైలేష్ నెక్స్ట్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటాడో చూడాలి. ఇప్పటిదాకా సీరియస్ సబ్జెక్టులే టచ్ చేసి తర్వాతా ఇదే బాటే కొనసాగించేలా ఉన్నాడు.



# టూరిస్ట్ ఫ్యామిలీని తెగ మెచ్చుకుంటున్నారు

నిన్న సూర్య రెట్రోతో పాటు తమిళంలో టూరిస్ట్ ఫ్యామిలీ విడుదలయ్యింది. తెలుగు డబ్బింగ్ చేయలేదు కానీ కోలీవుడ్ లో దీని మీద మంచి బజ్ ఉంది. డిస్ట్రిబ్యూటర్లకు ముందే ప్రీమియర్లు వేసి చూపించి మరీ సినిమాను అమ్మారంటే ఎంత కాన్ఫిడెన్స్ ఉందో అర్థం చేసుకోవచ్చు. రెట్రో లాంటి ప్యాన్ ఇండియా మూవీతో పోటీ ఎందుకని పలువురు నిలువరించినా ఓటిటి అగ్రిమెంట్ కోసం ఇష్టం లేకపోయినా క్లాష్ కు సిద్ధపడిన టూరిస్ట్ ఫ్యామిలీకి అనూహ్యంగా సూపర్ హిట్ టాక్ దక్కింది. విమర్శకులు, ప్రేక్షకులు యునానిమస్ గా  మెచ్చుకున్నారు. అండర్ డాగ్ గా వచ్చిన ఈ ఎంటర్ టైనర్ చివరిగా విజేతగా నిలుస్తోంది. అంతగా ఏముందో చూద్దాం. ఇదొక సింపుల్ కథ. శ్రీలంక నుంచి ఫేక్ డాక్యుమెంట్ల సహాయంతో తమిళనాడుకు వలస వచ్చిన ధర్మ దాస్ (శశికుమార్) తన భార్య (సిమ్రాన్), ఇద్దరు కొడుకులతో ఒక కాలనీలో దిగుతాడు. విచిత్ర మనస్తత్వాలు ఉండే ఆ వీధిలో మెల్లగా కలిసిపోతాడు. రకరకాల వ్యక్తుల పరిచయాలు, వాళ్ళ భావోద్వేగాలు, సమస్యలు అన్నింటిలో భాగమయ్యేందుకు ప్రయత్నిస్తాడు. అలా సాగుతున్న ఈ ఫ్యామిలీ ప్రయాణం ఏ మజిలీకి చేరుకుంది, ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయనేది తెరమీద చూస్తే బాగుంటుంది. సింపుల్ ఎమోషన్స్‌తో, హడావిడి లేని క్లీన్ కామెడీతో సాగే ఎంటర్ టైనర్ ఇది. దర్శకుడు అబిషణ్ జీవింత్ చిన్న వయసు యువకుడు. అయినా కూడా ఒక లైటర్ వీన్ స్టోరీని ఇంత హత్తుకునేలా తీయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. శశికుమార్, సిమ్రాన్, యోగిబాబు లాంటి సీనియర్ ఆర్టిస్టులతో పాటు కమలేష్ అనే చైల్డ్ ఆర్టిస్ట్ తోనూ అద్భుతమైన పెర్ఫార్మన్స్ రాబట్టుకున్న వైనం ఆకట్టుకుంది.

